RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 296 పేజీలు - 08 ఆదివారం 20 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



# యూపీఐపై చార్జీల కత్తి

- ప్రజల చెల్లింపులపై కొత్త భారానికి రంగం సిద్ధం
- మోడీ సర్కారు డిజిటల్ మోడల్‌కు ఇదేనా కొత్త దిశ?
- డిజిటల్ ఇండియా అంటూ కేంద్రం ప్రచారం
- ఎండీఆర్ పేరుతో వినియోగదారులపై పరోక్ష వడ్డన!
- కేంద్రం నిర్ణయంపై ఆర్థిక నిపుణులు విస్మయం

**తొలి అక్షరం/హైదరాబాద్: 19 :** డిజిటల్ ఇండియా.. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ.. ఆర్థిక సాధికారత అంటూ ప్రచారం చేసుకుంటున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పుడు యూపీఐ వ్యవస్థలో ఛార్జీల చర్చను తెరపైకి తెచ్చింది. ప్రజల రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారిన యూపీఐపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే నిర్ణయం.. డిజిటల్ చెల్లింపుల సౌలభ్యంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజలకు ఉచితంగా, సులభంగా అందుబాటులో ఉన్న వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో.. నిర్వహణ ఖర్చుల పేరుతో కొత్త ఆర్థిక నమూనాను తీసుకురావడం ఎందుకు? ప్రజలపై పరోక్ష భారం పడనుందా? మిగతా2లో...

# రష్యాపై కఠిన ఆంక్షల బిల్లుపై ట్రంప్ సంతకం

### - భారత్‌కు 100 శాతం టారిఫ్ ముప్పు..!



**తొలి అక్షరం/వాషింగ్టన్ సెప్టెంబర్ 19:** రష్యా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాలపై అత్యధికంగా 100 శాతం వరకు సుంకాలు విధించే నూతన ఆంక్షల బి ల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా సంతకం చేశారు. మిగతా2లో...

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు శ్రీరామరక్ష

- ఫిరాయింపులను ప్రోత్సహించిన బీఆర్ఎస్ కు చెంపపెట్టు
- ఎప్పుడు ఉప ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ సిద్ధం
- కేసీఆర్ ఫాంహౌజ్ పై ప్రజలకు నిజాలు తెలియాలి
- బీజేపీది పార్టీలను చీల్చేతత్వం
- మోదీ, అమిత్‌షా ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారు : పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్




# వికసిత్ భారత్‌లో తెలంగాణది కీలక పాత్ర



- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం
- దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను 5 నుంచి 10 శాతానికి పెంచే దిశగా ప్రణాళిక
- ప్రభుత్వ రుణాలపై ఆధారపడే విధానం నుంచి ప్రయివేటు, సంస్థాగత పెట్టుబడుల సమీకరణ వైపు అడుగులు
- క్యూర్-ప్యూర్-రేర్ విధానంతో రాష్ట్రవ్యాప్తంగా సమతుల్య అభివృద్ధి
- 30 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీ
- యువతే తెలంగాణకు అతిపెద్ద బలం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**తొలి అక్షరం/హైదరాబాద్: సెప్టెంబర్ 19 :** వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనలో తెలంగాణ కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దేశం నిర్దేశించుకున్న భారీ ఆర్థిక లక్ష్యాలను సుదూర ఆశయాలుగా కాకుండా, తక్షణ కార్యాచరణ బాధ్యతగా తెలంగాణ భావిస్తోందని వివరించారు. కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో న్యూఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ దిశగా భారతదేశ ప్రయాణానికి ఆర్థిక వనరుల సమీకరణ' సదస్సులో శనివారం డిప్యూటీ సీఎం ప్రసంగించారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, ఆర్థిక నిపుణులు ఈ సదస్సులో పాల్గొన్నారు. తెలంగాణ నుంచి డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. వికసిత్ భారత్ నిర్మాణాన్ని కేంద్రం లేదా రాష్ట్రాలు విడివిడిగా సాధించలేవని, సహకార సమాఖ్య స్ఫూర్తితో కేంద్రం--రాష్ట్రాలు కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు వనరులను సమర్థంగా సమీకరించడంతో పాటు బలమైన సంస్థలు, పరస్పర సహకార విధానాలు అవసరమన్ని తెలిపారు. తెలంగాణ కేవలం నిధులను కోరేందుకు కాకుండా, స్పష్టమైన అభివృద్ధి ప్రణాళిక, ఆర్థిక వనరుల సమీకరణకు నిర్దిష్ట విధానం, దీర్ఘకాలిక లక్ష్యంతో ఈ చర్చలో భాగస్వామ్యమవుతోందని తెలిపారు.

**ప్రయివేటు పెట్టుబడుల సమీకరణకు ప్రాధాన్యం**

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నిర్మించాలంటే మౌలిక వసతులకు నిధులు సమకూర్చే విధానంలో మిగతా2లో...

# మరిన్ని రంగుల్లో యూనిఫామ్స్ ఇవ్వండి

- వచ్చే ఏడాది కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక చేయాలి
- విద్యార్థులకు నాణ్యమైన సామాగ్రి ఇవ్వాలి
- సమీక్షా సమావేశంలో సీఎం ఏ రేవంత్‌రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్: సెప్టెంబర్ 19 :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని చెప్పారు. శనివారం నాడాయన విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పీ సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులుతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్య దేవరాజన్, నవీన్ నికోలస్, శ్రుతి ఓజా, మిగతా2లో...



# వరంగల్ విమానాశ్రయానికి పేరును సూచించండి :సీఎం

**తొలి అక్షరం/హైదరాబాద్: సెప్టెంబర్ 19 :** ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదురు చూసిన కల సాకారం కాబోతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రపంచస్థాయి ప్రమా ణాలతో కూడిన వరంగల్ ఎయిర్ పోర్టులో విమానాలు ఎగరబోతున్నాయని తెలిపారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దీర్ఘకాలంగా పెండింగ్ కలను నెరవేర్చలేదని తెలిపారు. దానికి బదులుగా ఆ పార్టీ నాయకులు విలాసవంతమైన ఫాంహౌస్‌లు, మిగతా2లో...




# తెలంగాణలో మరో 5 రోజుల వరకు భారీ వర్షాలు..

- బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా పెరగనున్న వానలు
- ములుగు, ఖమ్మం సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- రాష్ట్రంలో ఇప్పటివరకు 19 శాతం లోటు వర్షపాతం నమోదు
- అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు

# ఎల్‌నినో రాష్ట్రంలోనే ఉందా! ఆంధ్రా, కర్నాటకలో లేదా.?

- ప్రకృతిది కాదు..కాంగ్రెస్ తెచ్చిన కరువు
- రేవంత్ రెడ్డిది అసమర్థ పాలన..ఎకరం ఎండినా సీఎందే బాధ్యత
- పార్టీ ఫిరాయింపులో హైకోర్టు తీర్పు చెంపపెట్టు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వనపర్తి జిల్లాలో జూరాల కాలువ, సబ్ స్టేషన్ల పరిశీలన



# యూపీఐపై చార్జీల కత్తి

(మొదటి పేజీ తరువాయి)

అన్నదే ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. కేంద్రం తాజా నిర్ణయంపై ఆర్థిక నిపుణులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. **'నాలుగు శాతమే' అంటూ ప్రభావాన్ని తగ్గించి చూపే ప్రయత్నం** రూ.2,000లోపు లావాదేవీలు 96 శాతం ఉన్నాయని, కేవలం 4 శాతం వ్యాపారి లావాదేవీలకే ఎండీఆర్ వర్తిస్తుందని ఎన్‌పీసీఐ వివరణ ఇచ్చింది. అయితే లావాదేవీల సంఖ్యను మాత్రమే చూపిస్తూ సమస్యను చిన్నదిగా చూపడం సరైన విధానం కాదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. మొత్తం వ్యాపారి లావాదేవీల విలువలో 67 శాతం రూ.2,000కు మించిన లావాదేవీల నుంచే వస్తున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. వైద్య ఖర్చులు, పాఠశాల ఫీజులు, ఇంటి అద్దెలు, నెలవారీ సరుకులు, మొబైల్ ఫోన్ కొనుగోళ్లు వంటి సాధారణ అవసరాల్లోనూ రూ.2,000కు మించిన చెల్లింపులు ఉంటాయి. అందువల్ల ఎండీఆర్ ప్రభావం కొద్దిమంది సంపన్నులకు మాత్రమే పరిమితమవుతుందని చెప్పడం వాస్తవ పరిస్థితిని పూర్తిగా ప్రతిబింబించదని వారు చెప్తున్నారు. **వ్యాపారుల ఖర్చులు.. ప్రజలపై పరోక్ష భారం** ఎండీఆర్ ఛార్జీలను వినియోగదారులపై మోపకూడదని ప్రభుత్వం చేప్తోంది. అయితే వ్యాపారుల ఖర్చులు పెరిగినప్పుడు వాటిని ఇతర మార్గాల్లో భర్తీ చేసే అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయలేం. ఇప్పటికే వివిధ డిజిటల్ సేవల్లో కన్వీనియెన్స్ ఫీజులు, ప్లాట్‌ఫామ్ ఫీజులు, ఇతర రుసుముల పేరుతో వినియోగదారులపై ఖర్చులు పెరుగుతున్నాయి. యూపీఐ లావాదేవీలకు సంబంధించిన ఖర్చులు పరోక్షంగా వినియోగదారులకు చేరకుండా పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థ ఉందా? అన్నదే కీలకంగా మారింది. ప్రజలకు అందుబాటులో ఉన్న డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చే ముందు, దాని ప్రభావాలపై ప్రభుత్వం సమగ్రంగా వివరాలు వెల్లడించాలని మేధావులు సూచిస్తున్నారు.

# రష్యాపై కఠిన ఆంక్షల బిల్లుపై ట్రంప్ సంతకం

(మొదటి పేజీ తరువాయి)

ఈ చట్టాన్ని అమలు చేసే విషయంలో ట్రంప్ యంత్రాంగానికి విస్తృతమైన అధికారాలు లభించాయి. దీంతో భారత్, చైనా దేశాలు తీవ్రమైన అమెరికా సుంకాల ముప్పును ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ నూతన చట్టం ప్రకారం.. రష్యా నుంచి అత్యధికంగా ముడిచమురు లేదా గ్యాస్ దిగుమతి చేసుకునే టాప్-5 దేశాల నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై 30 రోజుల్లోపు 100 శాతం వరకు టారిఫ్‌లు విధించడానికి వీలుంటుంది. అదే విధంగా ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కొత్తగా రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేసే దేశాలు లేదా రష్యా ఆంక్షల నుంచి తప్పించుకోవడానికి సహకరిస్తున్న టాప్-5 దేశాలను కూడా ఈ నిబంధన వర్తింపజేయనున్నారు. భారత్, చైనా దేశాలు రష్యన్ ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్న ప్రధాన దేశాల జాబితాలో ఉన్నప్పటికీ ఈ బిల్లులో నిర్దిష్ట దేశాల పేర్లను స్పష్టంగా పేర్కొనలేదు. అలాగే టాప్-5 జాబితాను ఏ ప్రాతిపదికన లెక్కిస్తారనే దానిపై కూడా స్పష్టత లేదు. దీనివల్ల ఏ దేశాలపై సుంకాలు విధించాలనే అంశంపై ట్రంప్ యంత్రాంగానికి పూర్తి విచక్షణాధికారం లభించింది.నవంబర్‌లో మధ్యకాలిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వినియోగదారులపై భారం పడకుండా, ఇంధన ధరలు పెరగకుండా ట్రంప్ ఈ నిర్ణయం అమలులో కొంత సమయం తీసుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. గత 40 ఏళ్లలో కార్యనిర్వాహక శాఖకు కాంగ్రెస్ కొత్త టారిఫ్ అధికారులను కట్టబెట్టడం ఇదే మొదటిసారని వైట్‌హౌస్ లెజిస్లేటివ్ డైరెక్టర్ జేమ్స్ బ్రైడ్ తెలిపారు. కాగా ఏ దేశాలను లక్ష్యంగా చేసుకుంటారనే దానిపై స్పష్టత లేకపోవడం పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్, బ్రెజిల్, జపాన్, యూరోపియన్ యూనియన్ దేశాల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు నేషనల్ ఫారిన్ ట్రేడ్ కౌన్సిల్ ఉపాధ్యక్షురాలు జెనెట్ చు తెలిపారు. కొత్త టారిఫ్‌లు తమ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతాయని భారత్ ఇప్పటికే హెచ్చరించగా, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా అమెరికా అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలను చైనా తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ బిల్లులోని నిబంధనలు అస్పష్టంగా ఉన్నాయని, అధ్యక్షుడు తన విచక్షణాధికారాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని కొందరు న్యాయ నిపుణులు విమర్శిస్తున్నారు.

# వికసిత్ భారత్‌లో తెలంగాణది కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

మార్పు అవసరమని భట్టి విక్రమార్క వివరించారు. రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక వసతుల కోసం ప్రభుత్వ రుణాలపైనే అధికంగా ఆధారపడే పద్ధతి నుంచి క్రమంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయివేటు పెట్టుబడులు, సంస్థాగత నిధులు, సావరిన్ ఫండ్స్ నుంచి అధిక మొత్తంలో పెట్టుబడులను సమీకరించి, ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగించే నమూనా వైపు తెలంగాణ అడుగులు వేస్తోందన్నారు. ప్రాజెక్టుల్లో పెట్టుబడిదారుల రిస్క్‌ను తగ్గించడం, వయబిలిటీ గ్యాప్‌లను పూడ్చడం, ప్రయివేట్ పెట్టుబడులకు విశ్వాసం కల్పించడం వంటి అంశాల్లో ప్రభుత్వ నిధులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇందుకోసం పబ్లిక్--ప్రయివేట్ భాగస్వామ్యాలు (పీపీపీ), గ్రీన్ బాండ్లు, బ్లెండెడ్ ఫైనాన్స్ వంటి మార్గాలను బలోపేతం చేస్తున్నట్టు చెప్పారు. **క్యూర్-ప్యూర్-రేర్‌తో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి** అభివృద్ధి ఒకే నగరానికి పరిమితం కాకూడదని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాలు వెనుకబడకూడదన్న లక్ష్యంతో తెలంగాణ క్యూర్-ప్యూర్-రేర్ పేరుతో మూడు పరస్పర అనుసంధానిత ఆర్థిక ప్రాంతాలతో ప్రత్యేక అభివృద్ధి నమూనాను రూపొందించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ కేంద్రంగా క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్)ను అత్యున్నత సేవలు, కృత్రిమ మేధ, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ఫిన్‌టెక్, లైఫ్ సైన్సెస్, నాలెడ్జ్ ఆధారిత పరిశ్రమలకు కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. ప్రధాన రవాణా మార్గాల వెంట ప్యూర్ (పెరీ-అర్బన్ రీజియన్)ను పారిశ్రామిక, తయారీ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. రేర్ (రూరల్ అగ్రికల్చరల్ అండ్ రీసోర్సెస్ ఎకానమి) ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు తీసుకురానున్నట్టు చెప్పారు. **30 వేల ఎకరాలకు పైగా భారత్ ఫ్యూచర్ సిటీ** దేశంలో భవిష్యత్ నగరాలకు నమూనాగా 30 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో తొలి నెట్-జీరో, ఏఐ ఆధారిత గ్రీన్ మెగాసిటీగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ పరిశోధనా కేంద్రాలు, క్లీన్ టెక్నాలజీ పార్కులు, పర్యావరణహిత నివాస ప్రాంతాలు ఇందులో భాగంగా ఉంటాయని వివరించారు. **3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం** తెలంగాణ బలమైన ఆర్థిక పునాదులతో తదుపరి దశ వృద్ధికి సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. 2025-26లో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని, ప్రస్తుత ధరల ప్రకారం 10.7 శాతం వృద్ధి నమోదైందన్నారు. స్థిర ధరల ప్రకారం వాస్తవ జీఎస్‌డీపీ వృద్ధి 8.5 శాతంగా అంచనా వేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, ఇది జాతీయ సగటు రూ.2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలని వివరించారు. సేవల రంగం 13.5 శాతం, ద్వితీయ రంగం 9.4 శాతం వృద్ధి సాధించాయని తెలిపారు. ప్రస్తుత వృద్ధి పథంలో కొనసాగితే 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ 1.21 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా ఉందని, అయితే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని ప్రకటించారు. తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను ప్రస్తుతం ఉన్న దాదాపు 5 శాతం నుంచి 10 శాతానికి పెంచాలన్నది లక్ష్యమని తెలిపారు. **యువతే తెలంగాణకు అతిపెద్ద బలం** 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు మౌలిక వసతులు, పెట్టుబడులతో పాటు మానవ వనరులే అసలైన పునాది అని డిప్యూటీ సీఎం అన్నారు. తెలంగాణ యువతే రాష్ట్రానికి అతిపెద్ద బలమని వివరించారు. ఉన్నత విద్యకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ప్రముఖ అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆర్థిక వృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికీ చేరాలని, సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యం రాష్ట్రానికే పరిమితమైనది కాదని, 2047 నాటికి సుసంపన్నమైన, స్వావలంబనతో కూడిన వికసిత్ భారత్ నిర్మాణానికి తెలంగాణ అందించే భాగస్వామ్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు శ్రీరామరక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్: సెప్టెంబర్ 19 :**పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అని పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో ఈ ఫిరాయింపుల కల్చర్ ను తెచ్చిన కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీలకు ఇది చెంపపెట్టు అని విమర్శించారు. మూడు రోజులుగా ఢిల్లీలో ఉన్న మహేశ్ కుమార్ గౌడ్... శనివారం తెలంగాణ భవన్ లోని శబరీ బ్లాక్ లో మీడియాతో చిట్‌చాట్ చేశారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.2014, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వమే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందని గుర్తు చేశారు. టీడీపీలో గెలిచిన తలసాని, కాంగ్రెస్ నుంచి గెలిచిన సబిత, ఇతర పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు నేరుగా మంత్రి పదవులు ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్ ది అని మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి తీసుకుని ప్రతిపక్షానికి శాసనసభలో సరైన హోదా లేకుండా చేశారన్నారు. ఇప్పుడు పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలోనూ అప్పటి ప్రభుత్వం అనుసరించిన విధానాలను రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదన్నారు.**ప్రభుత్వాన్ని కూల్చుతామన్నారు...** పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే ముందు తమ ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకోవాలని బీఆర్ఎస్ నేతలకు పీసీసీ చీఫ్ హితవు పలికారు. ప్రధానంగా ఆనాటి సీఎం కేసీఆర్ అనేక నిబంధనలు ఉల్లంఘించి, ఫిరాయింపులను ప్రోత్సహించారని మండిపడ్డారు.**బీజేపిది పార్టీలను చీల్చే సంస్కృతి...** దేశవ్యాప్తంగా పార్టీ ఫిరాయింపులను బీజేపీ కూడా ప్రోత్సహించిందని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫిరాయింపులతో ఆగకుండా... పార్టీలను చీల్చి లబ్ది పొందే సంస్కృతికి తెరలేపిందని తీవ్రంగా మండిపడ్డారు. టీ-ఎంసీ, శివసేన, ఎన్‌సీపీ వంటి పార్టీలను చీల్చి పలు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీశారని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులపై దేశవ్యాప్తంగా ఒకే విధమైన రాజకీయ ప్రమాణాలు ఉండాలని అన్నారు. కాగా... ఎవరికి మంత్రి పదవులు ఇవ్వాలి, ఎప్పుడు ఇవ్వాలనే నిర్ణయం పూర్తిగా సీఎం రేవంత్‌రెడ్డిదేనన్నారు. పార్టీ, ప్రభుత్వానికి సంబంధించిన అంశాల్లో అధిష్టానం, ముఖ్యమంత్రి నిర్ణయాలకు అనుగుణంగానే ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

# వరంగల్ విమానాశ్రయానికి పేరును సూచించండి :సీఎం

(మొదటి పేజీ తరువాయి)

వారి కుటుంబ ఇష్టాలను తీర్చుకోవడంలోనే శ్రద్ధ చూపించారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో కల నిజం కాబోతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్ పోర్ట్ భూసే కరణ కోసం రూ.295 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. అవసరమైన భూమిని పూర్తిగా సేకరించి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించినట్టు తెలిపారు.అది ఒక విమానా శ్రయం మాత్రమే కాదనీ, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు ప్రవేశ ద్వారమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నుంచి విమానాలు గాలిలో ఎగరడం అంటే అది అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు సంకేతమని తెలిపారు. వరంగల్ లో రాబోయే నూతన విమానాశ్రయానికి పేరు పెట్టేందుకు సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు.

# మరిన్ని రంగుల్లో యూనిఫామ్స్ ఇవ్వండి


(మొదటి పేజీ తరువాయి)

సైదులు, సంతోష్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన వస్తువుల పంపిణీ వివరాలను అధికారులు సీఎంకు నివేదించారు. విద్యార్థులకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందనీ, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని తెలిపారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేశామన్నారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పంపిణీ పూర్తయిందని చెప్పారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్ షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని అధికారులు సీఎంకు వివరించారు. ఆయా వివరాల పట్ల ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. వచ్చే ఏడాది ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తక్షణం ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాల ప్రకారం పనిచేసిన అధికారుల్ని అభినందించారు.

# ఎల్‌నినో రాష్ట్రంలోనే ఉందా!... ఆంధ్రా, కర్నాటకలో లేదా.?

**తొలి అక్షరం/హైదరాబాద్: సెప్టెంబర్ 19 :** 'ఎల్‌నినో ప్రభావం తెలంగాణ రాష్ట్రంలోనే ఉందా! ఆంధ్రా, కర్నాటక రాష్ట్రాలలో లేదా.? రైతులకు నీళ్లు ఇవ్వలేని రేవంత్ రెడ్డిది.. అసమర్థ పాలన. ఎకరం పొలం ఎండినా సీఎందే బాధ్యత. ఇది ప్రకృతి తెచ్చినది కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు అన్నారు. శనివారం కొల్లాపూర్ పర్యటనలో భాగంగా వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో పర్యటించిన కేటీఆర్ జూరాల కాల్వలల్లోని నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మెన్ కరుణశ్రీ సాయి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి మాట్లాడారు. ఎల్ నినో పేరుతో ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, పంటలకు సాగునీరు ఇవ్వకపోవడమే కాకుండా విద్యుత్ కోతలతోనూ పంటలు ఎండిపోతున్నాయన్నారు. జూరాల డ్యామ్ లో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ కు ఎగువ ఉన్న పోతిరెడ్డిపాడు వెలిగొండ ప్రాజెక్టులకు 100 టీఎంసీల నీరు విడుదల చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం సాగుకు కృష్ణా జలాలను పాలమూరు రైతులకు ఇవ్వలేకపోతుందన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి నీటిని జూరాలకు తరలించవచ్చు కదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఆల్మట్టి నారాయణపూర్ ప్రాజెక్టుల వద్ద ఐదు మీటర్ల ఎత్తు పెంచడానికి కర్నాటక ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల అనేక రిజర్వాయర్లకు సాగునీరు అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును రూ.84 వేల కోట్లతో 40 టీఎంసీల నీటి కోసం కేసీఆర్ నిర్మిస్తే దానికి రేవంత్‌రెడ్డి కాకిగోల చేస్తున్నారని విమర్శించారు.కింద ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాగునీరు పోతుంది, కానీ పైన ఉన్న తెలంగాణకు నీళ్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఇది కేవలం గురువు మీద ఉన్న ప్రేమతోనే రేవంత్ రెడ్డి ప్రశ్నించడం లేదని విమర్శించారు. అత్యల్పంగా కృష్ణా నీటిని వినియోగించుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డిదే అని అన్నారు. కల్వకుర్తి లిఫ్టులను కొనసాగించకుండా రైతులకు సాగునీరు అందించకుండా ప్రభుత్వమే ఇబ్బందులు పెడుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు కరెంటు సరఫరా చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 6 గంటలు కూడా సరఫరా చేయడం లేదన్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు అన్నారు. తొలి వికెట్ దానం నాగేందర్ అని, మిగతా వారిని కూడా తొందర్లోనే పడగొడతామన్నారు. పార్టీ ఫిరాయించిన వారందరూ రాజీనామా చేసి గెలవాలన్నారు. మళ్లీ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని, ప్రజల కష్టాలన్నీ తీరుస్తుందని తెలిపారు. సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, పెబ్బేరు మండల పట్టణ పార్టీ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు కరుణశ్రీ, హరి శంకర్ నాయుడు, సౌజన్య, మన్యం, పార్టీ నాయకులు కర్రే స్వామి, పెద్దింటి వెంకటేష్, సాయి, విశ్వరూపం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో 5 రోజుల వరకు భారీ వర్షాలు..



**తొలి అక్షరం/హైదరాబాద్: సెప్టెంబర్ 19 :**వర్షాల కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) చల్లటి కబురు అందించింది. రాష్ట్రంలోఈ నెల 24 వరకు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ హైదరాబాద్ కేంద్రం తెలిపింది. ఇది క్రమంగా బలపడి దక్షిణ ఒడిశా- ఉత్తర ఆంధ్ర తీరాల వైపు కదులుతుందని, దీని ప్రభావంతో తెలంగాణలో వర్షాలు పుంజుకుంటాయని అంచనా వేసింది. ఈ వానాకాలంలో ఇప్పటివరకు రాష్ట్రంలో సాధారణం కన్నా 19 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ కొత్త అల్పపీడనంతో ఆ లోటు కొంతవరకు భర్తీ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఆదివారం, సోమవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, మెదక్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తర్వాతి రోజుల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్ సహా మరిన్ని జిల్లాలకు ఈ హెచ్చరికలు వర్తించనున్నాయి. హైదరాబాద్ నగరంలోనూ ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. రుతుపవనాల తిరోగమనం ఆలస్యమయ్యే సూచనలు ఉన్నాయని, అక్టోబర్ రెండో వారం వరకు వర్షాలు కొనసాగవచ్చని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# రోగుల భద్రతనాణ్యమైన వైద్య సేవలే ధ్యేయం

**- డా. డి. రామారావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య ఆరోగ్యశాఖ అధికారి ఖమ్మం.**




**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ - 19:** పాలేరు నర్సింగ్ & మెడికల్ కాలేజీలో " పేషంట్ సేఫ్టీ వారోత్సవాలలో భాగంగా, ఈరోజు వరల్డ్ స్నేక్ బైట్ అవేర్నెస్ డే' 19-09-26 పురస్కరించుకొని , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు మాట్లాడుతూ,వైద్య చికిత్సలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం, రోగుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వడం,ప్రతి వైద్యుడి, ఆరోగ్య కార్యకర్త ప్రాథమిక బాధ్యత అని,శనివారం,ఖమ్మం రూరల్ / ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పాలేరు నర్సింగ్ & మెడికల్ కాలేజీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'పేషెంట్ సేఫ్టీ వీక్' (సెప్టెంబర్ 14 నుంచి 20 వరకు), అలాగే 'వరల్డ్ స్నేక్ బైట్ అవేర్నెస్ డే' అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రామారావు మాట్లాడుతు,రోగుల భద్రత నిరంతర పర్యవేక్షణ ఆసుపత్రుల్లో సరైన రోగ నిర్ధారణ, సురక్షితమైన మందుల పంపిణీ, ఇన్ఫెక్షన్ల నియంత్రణ వంటి అంశాల్లో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి అని,రోగులు, వారి బంధువులు కూడా తమకు అందుతున్న వైద్య చికిత్స, మందుల వివరాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. పాముకాటు అపోహలు వీడాలి, ప్రాణాలు కాపాడాలి గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రజల్లో పాముకాట పట్ల మూఢనమ్మకాలు, అపోహలను వీడాలని ఐవీ&నూ సూచించారు. తక్షణమే ప్రథమ చికిత్సశ్రీశ్రీ బాధితుడిని కంగారు పడకుండా ప్రశాంతంగా ఉంచాలి,కాటు వేసిన శరీర భాగాన్ని వీలైనంత కదలకుండా స్థిరంగా ఉంచాలి,శరీరానికి ఉన్న గాజులు, ఉంగరాలు, బిగుతైన బట్టలను వెంటనే తొలగించాలి అని,ఏమాత్రం ఆలస్యం చేయకుండా 108 లేదా ఇతర వాహనాల ద్వారా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని, గాయం వద్ద బ్లేడులతో కోయడం, విషాన్ని నోటితో పీల్చడం చేయకూడదు అని,రక్త ప్రసరణ ఆగిపోయేలా గట్టిగా తాడు లేదా వస్త్రంతో కట్లు కట్టరాదు అని,మంత్రాలు, తాయెత్తులు, నాటు వైద్యం పేరుతో విలువైన కాలాన్ని వృథా చేయకూడదు అని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా 'యాంటీ-స్నేక్ వెనమ్' జిల్లా కేంద్ర ప్రధాన ఆసుపత్రితో పాటు ఖమ్మం జిల్లాలోని అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పాముకాటు విరుగుడు ఇంజెక్షన్లు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ఐవీ&నూ తెలిపారు. వర్షాకాలంలో పొలాల్లో పనులకు వెళ్లే రైతులు, కూలీలు గమ్ బూట్లు ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలేరు మెడికల్ & నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, వైద్య అధ్యాపకులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మరియు నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్-2027 ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం...: జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఫిరంగి

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ - 19:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ)-2027 పరీక్షల కోసం ఎస్.టి, ఎస్.సి, బి.సి. అభ్యర్థులకు రాజేంద్రనగర్‌లోని గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్షియల్ పద్ధతిలో ఉచిత ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఫిరంగి ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ, శ్రీరామ్స్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ భాగస్వామ్యంతో రాజేంద్రనగర్‌లోని మానస హిల్స్ వద్ద గల ఎస్టీ స్టడీ సర్కిల్‌లో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా 100 మందిని (ఎస్టీ-75, ఎస్సీ-15, బీసీ-10) ఎంపిక చేస్తారని, గత ఐదేళ్లలో ప్రిలిమ్స్ అర్హత సాధించిన ఎస్టీ అభ్యర్థులను మరో 20 మందిని కలిపి మొత్తం 120 మందిని ఈ శిక్షణకు ఎంపిక చేయడం జరుగుతుందని ఉప సంచాలకులు అన్నారు. డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని, 21 నుండి 32 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని, వికలాంగ అభ్యర్థులకు 35 సంవత్సరాల వరకు మినహాయింపు ఉంటుందని, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షలలోపు ఉండాలని అన్నారు.ంపికైన అభ్యర్థులకు 8 నెలల పాటు ఉచిత వసతి, భోజనంతో పాటు స్టడీ మెటీరియల్ అందిస్తారని ఉప సంచాలకులు అన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి ఈ నెల 23వ తేదీ వరకు గడువు ఉందని, ప్రవేశ పరీక్ష నెల 27వ తేదీన నిర్వహించబడుతుందని, సర్టిఫికేట్ల పరిశీలన & ఇంటర్వ్యూలు అక్టోబరు 1వ తేదీన చేపట్టి, ఎంపిక జాబితా ప్రకటన అక్టోబరు 2 న చేయనున్నట్లు తెలిపారు. తరగతులు అక్టోబరు 5వ తేదీ నుండి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు, ఇతర వివరాల కోసం https://welfare.sriramsias.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు..: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ - 19:**
ఈ నెల 21న (సోమవారం) ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య పరిపాలనా కారణాల రీత్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల, డివిజన్ల స్థాయిలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా సోమవారం మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ అన్నారు.ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖమ్మం సర్వ జన ఆసుపత్రిలో అందుబాటులో మానసిక వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక పర్యవేక్షణలో మెరుగైన సేవలు**

**వ్యసన విముక్తి చికిత్సలతో బాధిత కుటుంబీకుల్లో ఆనందం**

**వైద్య సేవలతో పాటు అవగాహన కార్యక్రమాలు**




**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ - 19:** ఖమ్మం జిల్లా సర్వ జన ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మెరుగైన వైద్యంతో పాటు మానసిక వైద్య విభాగం బాధితులకు విశిష్ట వైద్య సేవలు అందిస్తూ వారికి నూతన జీవితాన్ని అందిస్తోంది. సాధారణ మానసిక సమస్యల మొదలుకొని, వ్యసన విముక్తి, చట్టపరమైన సంరక్షణ దాకా ఎన్నో విభాగాలలో ప్రత్యేక శ్రద్ధతో ప్రజలకు ఉచితంగా సేవలు అందిస్తుంది.సాధారణ మానసిక వైద్య సేవల విభాగంలో సాధారణ మానసిక వైద్య చికిత్సలతో పాటు మాతా-శిశు మానసిక ఆరోగ్యం, బాల్యము నుండి వృద్ధాప్యం వరకు వచ్చే వివిధ రకాల మానసిక సమస్యలకు వ్యాధి నిర్ధారణ, సంపూర్ణ చికిత్స సేవలు అందుతున్నాయి. ఇక్కడ నెలకు సుమారు 300 వరకు కేసు నమోదవుతుండగా, ఒక్కో కేసుకు వ్యాధి తీవ్రతను బట్టి 3 నుండి 5 సంవత్సరాల కాలపరిమితితో చికిత్స అందిస్తున్నారు. వ్యసన విముక్తి సేవల్లో భాగంగా మద్యం, పొగాకు/సిగరెట్, గంజాయి, చరస్, ఓపియాయిడ్ వంటి మాదక ద్రవ్యాల బారిన పడిన వారికి ఇక్కడ పునరావాస సేవలు అందుతున్నాయి. వ్యసన విముక్తికి బాధితులకు కౌన్సిల్లింగ్, అవసరమైన వైద్య సేవలు అందించి, వారికి తిరిగి యధాస్థితి జీవితాన్ని ప్రసాదించడానికి అన్ని విధాల చేయుత అందిస్తున్నారు. దీనితో బాధితుని కుటుంబీకులు ఎంతో ఆనందాన్ని వెలిబుచ్చుతున్నారు.సాధారణ డి-ఎడిక్షన్ తో ప్రతి నెలా దాదాపు 60 కేసులలో వ్యసన ప్రభావం నుండి స్వేచ్ఛను, పునరావాసాన్ని కల్పిస్తున్నారు. కేసులో బాధితుని స్థితిని బట్టి సమయానుసారంగా తగుచర్యలు చేపట్టడం జరుగుతుంది. మాదక ద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి 8 వారాల పాటు ప్రతి వారం కౌన్సెలింగ్, మార్గదర్శకత్వం ఇస్తారు. ఆ తర్వాత 'ర్యాపిడ్ డ్రగ్ ప్యానెల్ టెస్టింగ్' చేసి, ఫలితం నెగెటివ్ అని వస్తే న్యాయస్థానానికి నివేదిక ఇచ్చి కేసు కొట్టేసేలా విజ్ఞప్తి చేస్తారు. వైద్య-న్యాయ సంబంధిత సేవలు ఈ విభాగంలో నెలకు 20 కేసులు నమోదు కాగా, నెలకు సగటున 5 గురు వ్యసనం నుండి పూర్తిగా బయటపడి మార్పు చెందుతున్నారు. ప్రస్తుతం ఈ విభాగంలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్, ఒక సీనియర్ రెసిడెంట్, ఒక ఐ౯ా-ా+ వైద్యుడు, నర్సింగ్ సిబ్బంది మాత్రమే విధుల్లో ఉన్నారు. తగినంత మంది నిపుణులు లేకపోవడంతో సేవలకు కొంత ఆటంకం కలుగుతోందని, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఇతర సైకియాట్రిక్ వైద్యులను ఇక్కడకు డెప్యుటేషన్‌పై నియమిస్తే మరింత మెరుగైన సేవలు అందించవచ్చని, ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక దృష్టితో పరిశీలిస్తున్నారు. రాబోయే కాలంలో సర్వ జన ఆసుపత్రిలో మానసిక వైద్య విభాగాన్ని మరింత పటిష్టం చేసి, బాధితులకు సత్వర చికిత్సలు అందేలా అన్ని చర్యలు చేపడుతున్నారు.

# బంజరు పల్లె కాపు వాడలో విద్యుత్ లైన్ పునరుద్ధరణ

**- బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్**





**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజర పల్లి గ్రామపంచాయతీలోనే కాపు వాడకు చాలా సంవత్సరాల నుంచి కరెంటు లూస్ పోల్స్ సమస్యతో ప్రజారావణకై ఆటంకంగా మారింది. గ్రామ ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా నర్సంపేట ఎమ్మెల్యే అభివృద్ధి దొంతి మాధవరెడ్డి తో మాట్లాడే కరెంటు సమస్యను తీర్చడం జరిగింది.. సర్పంచ్ మాట్లాడుతూ బంజేరుపల్లి గ్రామ అభివృద్ధికి కట్టుబడి గ్రామాభివృద్ధిలో గ్రామాన్ని ప్రథమ అంచుల్లో ఉంచడం కొరకు కృషి చేస్తానని మాట్లాడడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగాం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రాజారాం బుచ్చిరెడ్డి నర్సిరెడ్డి విజేందర్ కృష్ణ ఎరుకల కొమురయ్య పొన్నాల కృష్ణ పొన్నాల రవీందర్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బానోత్ వాలి పార్థివాదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ నార్య మాతృ మూర్తి అయినా బానోత్ వాలి అనారోగ్యం తో మరణించగా వారి పార్థివాదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భక్కిఅశోక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లావుడియా తిరుమల్ , రెడ్డవాడ సొసైటీ చైర్మన్ ఆవుల శ్రీనివాస్ నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్ మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ కెవి సుబ్బారెడ్డి బొల్లి కొండ మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్ డప్పు చంద్రు బొల్లికొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పార్థివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# న్యూ స్టార్స్ యూత్ గణపయ్యని దర్శించుకుని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ప్రత్యేక పూజలు



**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం లోని నందమూరి నగర్ కాలనీ న్యూ స్టార్స్ యూత్ వారు ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా విగ్నేశ్వర స్వామి వారిని దర్శించుకొనిప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ సహకార సంఘం చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ సొసైటీ డైరెక్టర్ కెవి సుబ్బారెడ్డి మాజీ సహకార సంఘం అధ్యక్షులు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి మూసిన శ్రీనివాస్ న్యూ స్టార్స్ యూత్ సభ్యులు ఈదునూరి శివాజీ, యశ్వంత్, మోతె విక్కీ, కొంగర దినేష్, కందిక రాకేష్, ఆకుల పెళ్లి నరేష్, కందిక పాల్సన్, జీని, ఈదునూరి, జ్యోతిష్ ,బన్నీ సన్నీ, సాయికుమార్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ధశీసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కు ఏర్పాట్లు...

**వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు**

**వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి**

**దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి**





**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ - 19:** గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. శనివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని కావాలసిన సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులో నీటిమట్టం ఉన్నందున బారికేడింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు, రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని, .అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ థెరిస్సా హైస్కూల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు

**- సెయింట్ థెరిస్సా హై స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ చల్లా మమతా యాకూబ్ రెడ్డి, నెక్కొండ మండల ఎమ్మార్వో వేముల రాజ్ కుమార్, నెక్కొండ మండల ఎంఈ ఓ భూక్య రవికుమార్**









**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ తెరిస్సా హై స్కూల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నప్రసాద వితరణ,కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నెక్కొండ మండల ఎమ్మార్వో వేముల రాజకుమార్, నెక్కొండ మండల ఎంఈఓ భూక్య రవికుమార్, సిఆర్పి రమేష్ లు అన్న వితరణ కార్యక్రమం లో పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ చల్లా మమత -యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో సమాజ కార్యక్రమాలను పాఠశాల నుండే ప్రతి విద్యార్థి యొక్క సర్వతో ముఖా అభివృద్ధికి పాటుపడుతూ పాఠశాలలో అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ అత్యుత్తమైన విద్యా సంస్థగా విద్యారంగా అనేక ఫలితాలను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ సెయింట్ తెరిస్సా హైస్కూల్ లోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతంగా గణపతి నిమర్జనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# ఎంపీ యుపిఎస్ బంజరపల్లి పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

- **పిటిఎం నిర్వహించిన ప్రధానోపాధ్యాయురాలు రజిత, ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్**





**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరు పల్లె గ్రామపంచాయతీ పరిధిలోనీ ఎంపీ యుపిఎస్ బంజరపల్లి పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం) పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పిల్లల అభ్యసన పురోగతిని ఉపాధ్యాయులతో చర్చించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకునే ఉన్నత శిఖరాలకు ఎదగాలని , తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మాటలను తూచా తప్పకుండా పాటించే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహిత మరియు టింకు సార్ తల్లిదండ్రులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది..


# జిల్లా కలెక్టర్ సత్య శారదాని కలిసి వినతి పత్రం అందచేసిన నెక్కొండ సోసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి హన్మకొండ లోని కలెక్టర్ కార్యాలయం లో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా కలెక్టర్ మేడం ని కలిసి నెక్కొండ సొసైటీ లోని రైతుల రుణాల గురించి మరియు సొసైటీ లో జరుగుతున్న పలు అంశాలగురించి మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందచేసిన నెక్కొండ సహకార సంఘ అధ్యక్షులు చల్లా శ్రీపాల్ రెడ్డి స్వామి స్వయంగా జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగింది.

# గణేష్ నిమజ్జనం పాయింట్‌కు చేరుకునే మార్గాలు... పాటించవలసిన ట్రాఫిక్ సూచనలు

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ – 19:** 1) రూరల్ మండలం నుంచి మరియు రాపర్తి నగర్,బీసీ కాలనీ, కూరగాయల మార్కెట్, ఆర్ఆర్ స్కూల్ ఏరియా, కొత్త బస్టాండ్ ఏరియా, సాయిబాబా ఆర్చ్, ఆర్టిఏ ఆఫీస్ ఏరియా, బ్యాంక్ కాలనీ, వికలాంగుల కాలనీ, బల్లేపల్లి,ఖానాపురం టేకులపల్లి,న్యూ విజన్ కాలేజ్ పైపు నుండి వచ్చే గణేష్ విగ్రహాలు బైపాస్ ద్వారా ఎన్టీఆర్ సర్కిల్ కి చేరుకొని అక్కడి నుండి ఇల్లందు ఎక్స్ రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ జడ్పీ సెంటర్,చెరువు బజార్ బోనకల్ ఎక్స్ రోడ్, చర్చి కాంపౌండ్, ముస్తాఫ్ నగర్ సంబానినగర్, రాఘవ మెడికల్స్, శ్రీరామ్ హిల్స్, దంసలాపురం చెరువుకి వెళ్లేదారి గుండా నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి. 2) పంపింగ్ వెల్ రోడ్, గాంధీనగర్, మోతీనగర్, పిఎస్ఆర్ రోడ్, గాంధీచౌక్ సారధినగర్, బొక్కలగడ్డ నుండి వచ్చే వాహనాలు నయాబజార్ నుండి జూబ్లీ క్లబ్ మయూరి సెంటర్, మామిళ్లగూడెం, బురాన్ పురం, బస్ డిపో ఏరియా, కమాన్ బజార్, కస్బా బజార్ నుండి వచ్చే వాహనాలు కిన్నెరసెంటర్, జడ్పీ సెంటర్, చెరువు బజార్ , చర్చి కాంపౌండ్ మీదుగా నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి. 3) శ్రీ శ్రీ, సర్కిల్, శ్రీ నగర్ కాలనీ, రోటరీ నగర్, ఇందిరానగర్, పాత మమతా మెడికల్ కాలేజీ, మమత ఎక్స్ రోడ్, కవి రాజు నగర్, పాత కలెక్టరేట్ బ్యాక్ గల విగ్రహాలు....గట్టయ్య సెంటర్, బ్యాంక్ కాలని,వీడియోస్ కాలనీ నుండి వచ్చే వాహనాలు ఇల్లందు ఎక్స్ రోడ్డు నుండి జడ్పీ కి




చేరుకొని చర్చి కాంపౌండ్ ద్వారా నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి. 4) వెంకటగిరి ఎక్స్ రోడ్, శ్రీనివాస నగర్, గ్రేయిన్ మార్కెట్ ఏరియా, ప్రకాష్ నగర్, గుట్టల బజార్, జహీర్ పుర తండా అయ్యప్ప స్వామి టెంపుల్ ఏరియా విగ్రహాలు మొత్తం మెయిన్ రోడ్డు ద్వారా చర్చి కాంపౌండ్ కి చేరుకొని అక్కడి నుండి నిమజ్జనం పాయింట్ కి చేరుకోవాలి. 5) గొల్లగూడెం మధురానగర్ రాఘవయ్య నగర్ మమతా కాలేజ్, హార్వెస్ట్ స్కూల్ ఏరియా, అల్లిపురం, కొత్తగూడెం, అల్లిపురం ఎక్స్ రోడ్డు నుండి వచ్చే విగ్రహాలు టాటా మోటార్స్ ద్వారా చెరువు బజార్, చర్చి కాంపౌండ్ ద్వారా నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి. 6) బోనకల్ ఎక్స్ రోడ్, చర్చి కాంపౌండ్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, మిషన్ హాస్పిటల్ ఏరియా, ముస్తఫా నగర్, సంబాని నగర్, పరికముక్కల కాలనీ, శ్రీరామ్ నగర్, శ్రీరామ్ హిల్స్ నుండి వచ్చే విగ్రహాలు మెయిన్ రోడ్డు ఎక్కి నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి. **తిరుగు ప్రయాణం** 7) నిమజ్జనం అనంతరం ప్రజలు మరియు వాహనాలు నిమజ్జనం పాయింట్ నుండి జయశంకర్ విగ్రహం వరకు చేరుకొని ప్రకాష్ నగర్, శ్రీనివాస్ నగర్, జహీర్ పుర తండా, అయ్యప్ప టెంపుల్, వెంకటగిరి ఎక్స్ రోడ్ వైపు వెళ్లేవారు దంసలాపురం బ్రిడ్జిని దాటి బ్రిడ్జి కింది నుండి దంసలాపురం ఊర్లో నుండి ఎస్వీఎం స్కూల్ గుండా శ్రీనివాస నగర్, అయ్యప్ప టెంపుల్, ప్రకాష్ నగర్ వైపు వెళ్లి మెయిన్ రోడ్డు ద్వారా వారి గమ్యస్థానాలకు వెళ్ళవచ్చును. 8) ముస్తఫా నగర్, మమతా రోడ్, ఇల్లందు ఎక్స్ రోడ్, ఎన్టీఆర్, బల్లేపల్లి మామిళ్లగూడెం, న్యూ బస్టాండ్ రాపర్తి నగర్, రూరల్ పైపు వెళ్లేవారు జయశంకర్ విగ్రహం దగ్గర నుండి శ్రీరామ్ హిల్స్, రాఘవ మెడికల్స్ దగ్గర రోడ్ క్రాస్ చేసి పరికముక్కల కాలనీ ద్వారా అల్లిపురం ఎక్స్ రోడ్డుకు చేరుకొని అక్కడి నుండి టాటామోటార్స్, లకారం, మమత ఎక్స్ రోడ్డుకు చేరుకొని ఇందిరానగర్, శ్రీశ్రీ ద్వారా బైపాస్ కు చేరుకొని వారి గమ్యస్థానాలకు వెళ్ళవచ్చు. 9) వినాయక నిమజ్జనం అనంతరం బయటకు వెళ్లే దారులను కేవలం వన్ వే ట్రాఫిక్ మాత్రమే అనుమతించబడును కావున ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించి ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించగలరు.

# బాలు పత్తి విత్తనాలపై రైతులకు అవగాహన

**- లక్ష్మీపురంలో కోర్ కంపెనీ ఫీల్డ్ డే.. పంటను పరిశీలించిన రైతులు**




**తొలి అక్షరం/కొణిజర్ల, సెప్టెంబర్ 19:** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం లక్ష్మీపురం గ్రామంలో రైతు కొర్ర కృష్ణ పొలంలో కోర్ కంపెనీ బాలు పత్తి విత్తనాల ఫీల్డ్ డే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తీగలబంజార, సింగరాయపాలెం, మెకాలకుంట, సాలెబంజర తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు బాలు పత్తి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి మొక్కల ఎదుగుదల, కాయల ఏర్పాటు, ఎరువుల వినియోగం, పంట యాజమాన్యం, చీడపీడల నివారణపై కంపెనీ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలు పత్తి విత్తనాల ప్రత్యేకతలు, సాగు పద్ధతులు, పంట సంరక్షణ చర్యలపై ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కంపెనీ సేల్స్ మేనేజర్ మోతిలాల్, ఫీల్డ్ స్టాఫ్, డీలర్ కుమ్మరి నాగేశ్వరరావుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతకు పెద్దపీట

**- ఏన్కూరు గురుకులాన్ని తనిఖీ చేసిన అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ శ్రీనివాస్**



**తొలి అక్షరం/ఏన్కూర్ సెప్టెంబర్ 19:** ఏన్కూరు మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ శ్రీనివాస్, పీఆర్ ఏఈ హైదరాబాద్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ కార్తీక్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తరగతి గదుల్లోకి వెళ్లిన అధికారులు విద్యార్థులతో మాట్లాడి బోధన, తరగతుల నిర్వహణ, వసతి, భోజనం, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, మౌలిక సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా అనే అంశాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం డార్మిటరీలు, బెడ్లు, ఫ్యాన్లు, విద్యుత్ బల్బులు, డైనింగ్ హాల్, తాగునీరు, పారిశుద్ధ్య వసతులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశంపై ఉపాధ్యాయులతో చర్చించారు.విద్యార్థులకు భోజనం, వసతి, విద్యుత్, తాగునీరు తదితర అంశాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. పాఠశాల, కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పాఠశాల, డార్మిటరీలకు మధ్యలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు ప్రత్యేకంగా పరిశీలించారు.

విద్యార్థులు రాకపోకలు సాగించే ప్రాంతానికి సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని గుర్తించారు.విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షితమైన ప్రదేశానికి తరలించే అంశంపై సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, తరగతుల నిర్వహణ, వసతి, భోజన సదుపాయాలపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో అధికారులు సమీక్షించారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ శ్రీనివాస్ సూచించారు.ఈ తనిఖీలో గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ వేము రాజుతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గర్భిణీలు ఐసిడిఎస్ సేవలను ఉపయోగించుకోవాలి



**తొలిఅక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 19;** నెల్లికుదురు మండలం, మునిగలవేడుగ్రామస్థాయిలో ఐసిడిఎస్ రెండున్నర నెల్లికుదురు సెక్టార్ సూపర్వైజర్ . సరిత, మునిగలవేడు ఐవాంట్ పోషణ మాసం సంబంధించిన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. మరియు కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్ శ్రీమంతము కూడా నిర్వించడం జరిగింది.దీనికి సర్పంచ్ బొల్లికొండ చైతన్య గారు, ఉప సర్పంచ్ కొమ్మనబోయిన మల్లయ్య హాజరు కావడం జరిగింది.సర్పంచ్, సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఐసిడిఎస్ సేవలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించుకోవాలని, ఇక్కడ ఇచ్చే ఆహారం లో అన్ని రకాల పోషకాలు ఉంటాయి అని, అలాగే రోజు తీసుకునే ఆహారం లో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించడం జరిగింది. సూపర్వైజర్ సరిత, గర్భిణులు, బాలింతలు, పిల్లలు అందరూ సరైన పోషణ తో కూడిన ఆహారం తీసుకోవాలని అందులో ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్లు ఉన్న డైట్ తీసుకోవాలని, అనీమియా రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, రోజు వారి ఆహారంలో పాలు, గుడ్లు, బీట్రూట్, బెల్లం, నువ్వులఉండలు, పల్లిపట్టిలు, మునగాకు,వష్ ఐరన్ సమృద్ధిగా దొరికే ఆహారాలు తీసుకోవాలి అని అలాగే వయసుతో సంబంధం లేకుండా అందరూ పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని మరియు సామ్, మామ్ పిల్లలను తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ సమావేశం లో పాఠశాల ఉపాధ్యాయులు గీత, సుధాకర్, యుగెంధర్, గర్భిణీలు, బాలింతలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# గణపతి నవరాత్రులలో భాగంగా చండీ హోమం

● శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి






**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** శ్రీ రామకృష్ణ సేవా సమితి హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రులలో భాగంగా నేడు గణపతి సహిత చండీ హోమాన్ని వేద త్రిపుర పీఠం అర్చక బృందం పెద్దలు లోకే రాము మార్గదర్శనములో గట్టు వినీల్ శర్మ,వేదాంతం రమేష్,శిష్టా ప్రణీత్,రాజేశ్వర శాస్త్రి,దినేష్ శర్మ,లక్ష్మీ నరసింహ శర్మ,తుమ్మారి రావు మొదలైన బ్రాహ్మణోత్తములచే ఘనంగా నిర్వహించబడింది.అనంతరము మహా అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి,క్రియాశీల కమిటీ సభ్యులు ప్రభు చైతన్య,నవీన్ రెడ్డి,సూర్య,కెవి రావు,మాతాజీలు సరోజనమ్మ,అనిత,లక్ష్మి దేవి,శిల్ప,అరుణ,యువ విభాగం కార్యకర్తలు రమేష్,శ్రీకాంత్,నరేష్,మంద సమ్మయ్య కాలనీవాసులు సుమారు వందమందికి పైగా పాల్గొన్నారు.

# నిమజ్జనం సవ్యంగా జరిగేందుకు చర్యలు చేపట్టాలి

● అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాటు చేయాలి...: పురపాలక సంఘ చైర్ పర్సన్ గూగులోత్ జ్యోతి రమేష్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 19:** గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పురపాలక సంఘ చైర్పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని నిజాం చెరువులో గణేష్ నిమజ్జనలు రానున్న సందర్భంగా ఏర్పాట్లను చైర్ పర్సన్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేస్తూ నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బందితో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు.నిమజ్జన కార్యక్రమంలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, చెరువు వద్ద బారికేడింగ్, విద్యుత్ సౌకర్యాలు, లైటింగ్, పారిశుద్ధ్య చర్యలు, తాగునీటి వసతి వంటి ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా భక్తులు చెరువులోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులు, వృద్ధుల విషయంలో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని తెలిపారు. ఎలాంటి అపశృతి జరగకుండా నిరంతరం గస్తీ కాస్తూ ఉండాలన్నారు.గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రజలు పురపాలక సంఘ అధికారులు, పోలీసుల సూచనలను పాటించాలని చైర్మన్ కోరారు. ప్రజల సహకారంతో నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. సందర్శించిన వారిలో పురపాలక సంఘ వైస్ చైర్మన్ సుర్జపు సోమయ్య, మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్, ఎస్డిపిఓ తిరుపతి, సీఐ అంజలి, ఏ ఈ కుమార్, పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కోదాడ మెగా జాబ్ మేళాకు యువత తరలింపు

- రామన్నపేటలో బస్సు ప్రారంభం




**తొలి అక్షరం/రామన్నపేట, సెప్టెంబర్ 19:** కోదాడలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పిలుపుమేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా యువతీ యువకులు తరలివస్తున్నారు.నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆదేశాల మేరకు రామన్నపేట మండలంలోని వివిధ గ్రామాల నిరుద్యోగ యువతకు ఇది గొప్ప అవకాశమని తహసీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి బస్సును జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉమారాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్, మొహమ్మద్ నాసర్, జెల్లా వెంకటేశం, గురికే శేఖర్, కేశవదాస్ వెంకటేశం, మొహమ్మద్ మన్సూర్, జీపీఓ కొమ్ము నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గాలికి - ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి: డాక్టర్ ఎన్. అశోక్

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 19:** తెలంగాణలో ప్రజా పాలనను గాలికి వదిలేసి అధికార, ప్రతిపక్షాలు సొంత ఆస్తుల కోసం పాటుపడుతున్నాయని విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్. అశోక్ విమర్శించారు.రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే గవర్నర్ చొరవ తీసుకుని రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను తెలంగాణ నుండి తరిమివేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.




# హనుమకొండలో ఘనంగా 'చాత్రోంకీ గూంజ్'

## రాహుల్ గాంధీ ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేసిన హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** లోక్‌సభ ప్రతిపక్ష నేత,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన దేశవ్యాప్త విద్యార్థి యువజన సంవాద ఉద్యమం "ఛాత్రోం కీ గూంజ్ - విద్యార్థుల గర్జన" సభకు మద్దతుగా హనుమకొండ డిసిసి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సమన్వయంతో డిసిసి కార్యాలయంలో ప్రత్యక్ష ప్రసారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య,శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,వరంగల్ డీసీసీ అధ్యక్షుడు అయ్యూబ్,మహిళా అధ్యక్షురాలు బంక సరళ,డీసీసీ జనరల్ సెక్రటరీ,డీసీసీ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ కమిటీ కన్వీనర్ మారంరెడ్డి కొటిల్ రెడ్డి,కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్,స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ ఛైర్మన్ గోవిందు శ్వేత,హనుమకొండ జిల్లా ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు వేణు చారి,అలువాల కార్తీక్ లతో పాటు పలువురు ముఖ్య నాయకులు,విద్యార్థి విభాగాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ...ఈ రోజు మనం ఇక్కడ ఒక ప్రత్యేకమైన,అత్యంత ప్రాముఖ్యమైన అంశం గురించి మాట్లాడుకోవడానికి సిద్ధమయ్యాం.అదే"ఛాత్రోం కీ గూంజ్ - విద్యార్థుల గర్జన"! చరిత్రను తిరగరాసే శక్తి,సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే సత్తా కేవలం యువతకు,విద్యార్థులకు మాత్రమే ఉంది.చరిత్రలో ఎప్పుడు ఏ అన్యాయం జరిగినా,పాలకులు ఎప్పుడు దారి తప్పినా...మొదటగా ప్రశ్నించిన గొంతుక విద్యార్థిదే అని మనమంతా గుర్తుంచుకోవాలి.నేడు మన దేశంలో విద్యా వ్యవస్థ ఎలాంటి పరిస్థితుల్లో ఉందో మనమంతా చూస్తూనే ఉన్నాం.ఒకవైపు రాత్రింబవళ్లు కష్టపడి చదివిన విద్యార్థుల కలలను ఛిద్రం చేస్తూ నిరంతరం జరుగుతున్న పరీక్షల పేపర్ లీకేజీలు,మరోవైపు పేద,మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతున్న అధిక ఫీజులు మనల్ని వేధిస్తున్నాయి.సకాలంలో జరగని పరీక్షలు,ఉద్యోగ నియామకాల్లో అనవసరమైన ఆలస్యం వంటివన్నీ నేటి యువత భవిష్యత్తును చీకట్లోకి నెడుతున్నాయి.ఎంతో ఆశతో,కోచింగ్ సెంటర్లలో మరియు హాస్టళ్లలో నరకయాతన అనుభవిస్తూ చదువుకుంటున్న విద్యార్థులకు నేడు సరైన భద్రత కరువైంది.ఒక విద్యార్థి తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు.మన నిశ్శబ్దం పాలకులకు బలంగా మారకూడదు.మన హక్కుల కోసం,మన ఉజ్వల భవిష్యత్తు కోసం మనమంతా ఒక్కతాటిపైకి రావాలి.ఈ విద్యార్థుల గర్జన దేశంలోని ప్రతి మూలకు వినిపించాలి.ఢిల్లీ పీఠాలు కదిలేలా మన గొంతుకను పెంచుదాం.పరీక్షల ఒత్తిడి లేని,పేపర్ లీకేజీలు లేని,మెరుగైన విద్యా భారతదేశాన్ని నిర్మించుకోవడానికి మనమంతా భాగస్వామ్యులం అవుదాం.ఈ మధ్య కాలంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు,నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న జాతీయ స్థాయి విద్యా, ఉద్యోగ సమస్యలను,వారి ఆవేదనలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే క్రమంలో రాహుల్ గాంధీ ఈ వినూత్న వేదికను నిర్మించారని కొనియాడారు.విద్యావ్యవస్థలో సంస్కరణలు,పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత చదువులు,సకాలంలో ఉద్యోగ నియామకాల కల్పన ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.హనుమకొండ జిల్లా యువత భవిష్యత్తుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.దేశాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు యువత కేవలం చదువులకే పరిమితం కాకుండా సామాజిక అంశాలపై అవగాహన పెంచుకుంటూ రాహుల్ గాంధీ అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు,మండల,డివిజన్ అధ్యక్షులు, విద్యార్థి,యువజన విభాగాలు పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,ఆర్ జి పి ఆర్ ఎస్ నాయకులు,మహిళా కాంగ్రెస్,యువజన కాంగ్రెస్,ఎన్ఎస్ యుఐ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని,లైవ్ స్ట్రీమింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.









# నాదస్వర సేవ ఉత్తిష్ఠ గణపతికి మంత్ర అనుష్టానములు పంచామృత ఫల రసాభిషేకములు

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఆరవ రోజు ఉదయం ఐదు గంటలకు నాదస్వర సేవ ఉత్తిష్ఠ గణపతికి మంత్ర అనుష్టానములు పంచామృత ఫల రసాభిషేకములు గణపతి సూక్త పంచసూక్త విధానంతో అభిషేకాదులు నిర్వర్తించి అనుష్టాన తర్పణములు చతురావృత్తి తర్పణములు పూజలు నిర్వర్తించి లక్ష దూర్వాయుగ్మం పత్రితో గరకతో ప్రకృతి సహజమైనటువంటి గరకతో లక్ష గరిక దూర్వాయుగ్మ పూజతో లక్ష వినాయక నామాలతో లక్ష గరిక పూజ నిర్వర్తించారు.షోడశోపచార పూజలు పాయసాన్న నైవేద్యం నీరాజనం మంత్రపుష్పములు సమర్పించి మృణమయ ఉత్తిష్ఠ గణపతిఆరాధన అనంతరం యాగశాలలో గణపతి నవగ్రహ రుద్ర సహిత పంచసూక్త సహిత జయదిహోమాదులు నిర్వర్తించి లోక కళ్యాణార్థం భక్తుల మనోభావాలకు అనుగుణంగా సర్వారిష్టాలు తొలగాలని దీర్ఘకాలిక వ్యాధులు నశించాలని హోమం నిర్వర్తించారు.నిత్య అన్న ప్రసాద వితరణ నిర్వర్తించడం జరిగినది,ఈ అన్నదాన ప్రసాద వితరణలో గోదావరి జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నం పరబ్రహ్మ స్వరూపంగా ప్రసాదాలు స్వీకరించారు.సాయంకాల సమయంలో శివానంద కల్చరల్ ట్రస్ట్ బి సుధీర్ రావు శిష్య బృందం చే భాష సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వర్తించారు.ప్రదోష కాలంలో చతుర్వేద పూజ నిర్వర్తించి ప్రదోషకాల పూజ నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో ఉభయ దాతలుగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాగితోజు శివలింగాచారి,సోమ సురేష్,ఎర్రోళ్ల వంశీ,కట్ల రాజు,వృక్షాల చంద్రశేఖర్,ఉభయ దాథలుగా వ్యవహరించారు,వందలాది మంది భక్తులు స్వామివారిని మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో మహిళలు మంగళహారతులతో గశీ గణపతయే అంటూ స్వామివారి ని సింహ వాహనంపై హనుమకొండ పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.ఈ రోజు అలంకార విశిష్టత కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి కలవ్ చండి వినాయకౌ ఇది పురాణ సూక్తి బట్టి కలియుగ దైవం శ్రీ బాలాజీ కలియుగంలో శీగ్రఫలములు ఇచ్చే దైవం శ్రీ మహాగణపతి కావున ఈ మూర్తులు ఇద్దరినీ ఏకీకృతం చేసి ఆరాధిస్తే కలియుగంలో ఉండే పాపాలు పరిహరింపబడి శీఘ్రముగా శివ ఫలితాలు కలుగుతాయని పురాణోక్తి వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ,ప్రణవ్ నిర్వర్తించారు.ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి అనిల్ కుమార్ ఉత్సవాలను పర్యవేక్షించారు.ఆలయ సిబ్బంది మధుకర్ రామకృష్ణ రజిత తమ సేవలను అందించారు



# తెలంగాణ మట్టి రసజ్ఞతను, ఉద్యమ చైతన్యాన్ని తన గొంతుతో ప్రపంచానికి చాటిన సాహితీ శిఖరం..

గజ్జె కట్టిన గొంతుక
ఉద్యమ పోరులో పిడికిలై లేచావు,
పాటల తుఫానై మేఘమై కురిశావు!
నీ కాళ్ల గజ్జెల సప్పుడు వింటే
తెలంగాణ నేల పులకించిపోయే!
గొంతులో తెలంగాణ అమృతం,
ఆటలో చెరగని చైతన్యం!
పాటే ప్రాణమై జీవించిన ఓ కళాకారా,
మరణం లేని పాటవై ప్రతి గుండెలో
మిగిలావు!
జోహార్ సాయిచందన్న!పాలమూరు బిడ్డవై
పుట్టావు,
పాటల జల్లుతో ప్రపంచాన్ని తడిపావు!
మైకు ముందర నువ్వు నిలబడితే
జన సంద్రం జై కొట్టి పారేది!
చిరునవ్వుతో పలకరించే నీ మనసు,
పల్లె పదాలకు ప్రాణం పోసిన నీ కంఠం!



కాలం నిన్ను తీసుకెళ్లినా,
నీ పాట ఎప్పటికీ అమరం!

జయంతి శుభాకాంక్షలతో స్మరాంజలి!
సెలయేటి పాటలా సాగింది నీ పయనం,
స్వరాన్ని ఆయుధంగా మార్చిన నీ
రూపం!
అమ్మ పాటైనా, బహుజన బాటై,
తెలంగాణ అభివృద్ధి నాయకుడై
నీ గొంతు తాకితే మైమరిచేది
సమాజం!
కలకాలం నిలిచే ఓ అమర
గాయకా,
నీ జయంతి పూట నీ జ్ఞాపకాలే
మాకు వెలుగు!
నీ జానపద రూపానికి, విప్లవ
స్వరానికి
శతాధిక వందనాలు!

సాహితీ శిఖరం స్వర్గీయ
సాయిచందన్న గారి జయంతి
సందర్భంగా ఆ కళాకారుడి అమర
స్మృతికి ఘనమైన కవితా నివాళులు...!

– నాగెల్లి మురళి గాయకుడు

తొలి అక్షరం



# త్వరితగతిన కేసులు పరిష్కరించాలి

## ప్రజలకు న్యాయం జరిగిన చూడాలి...

## హైకోర్టు జడ్జ్ జస్టిస్ ఇవి వేణుగోపాల్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 19:** త్వరితగతిన కేసులు పరిష్కరించాలని, ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని హైకోర్టు జడ్జి జస్టిస్ వేణుగోపాల్ సూచించారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు భవనం ప్రారంభించిన హైకోర్టు జడ్జ్ జస్టిస్ ఈవి వేణుగోపాల్, జస్టిస్ ఎన్. రాజేశ్వరరావు, జస్టిస్ బిఆర్. మధుసూదనరావులు నూతన న్యాయస్థానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవి వేణుగోపాల్ మాట్లాడుతూ, న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగం తీసుకురావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. న్యాయవ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి బార్ బెంచ్ మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. కోర్టులో వాదనలు వినిపించే ప్రతి న్యాయవాది రాటటఅఎవతీ శీట్స్త్రవ జశీబతీ గా వ్యవహరిస్తూ, న్యాయస్థానానికి సహకరించాలని, చట్టపరమైన అంశాలను సమగ్రంగా కోర్టు ముందుంచాలని సూచించారు. న్యాయమూర్తులు ప్రతి కేసును ఎంతో శ్రద్ధగా పరిశీలించి, చట్టపరమైన అంశాలను అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. న్యాయవాదులు కూడా న్యాయస్థాన నిర్ణయాలను విస్తృత దృక్పథంతో అర్థం చేసుకోవాలని సూచించారు. తాను న్యాయవాదిగా ఉన్న సమయంలో ఎదుర్కొన్న ఒక కేసు అనుభవాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని అనంతరం పూర్తిగా అధ్యయనం చేయడం ద్వారా, తాను వాదనలో ప్రస్తావించలేకపోయిన ముఖ్యమైన అంశాన్ని గుర్తించానని తెలిపారు. ఈ అనుభవం ద్వారా న్యాయవ్యవస్థలో నిరంతర అధ్యయనం, ఆత్మపరిశీలన ఎంత ముఖ్యమో వివరించారు.

**రాజ్యాంగ హక్కులు ప్రతి ఒక్కరికీ అందాలి**

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు, న్యాయపరమైన రక్షణలు అందరికీ సమానంగా అందేలా చూడాల్సిన బాధ్యత న్యాయవ్యవస్థ, బార్, కార్యనిర్వాహక వ్యవస్థతో పాటు ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19, 21 మరియు ఆర్టికల్ 51 ఏలోని స్ఫూర్తిని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని బలహీన వర్గాలు, ఆశ్రయ గృహాల్లో ఉన్న పిల్లలు ఇతర అవసరమైన వారికి చట్టపరమైన రక్షణ, సంక్షేమ సేవలు అందేలా న్యాయవ్యవస్థ మరియు కార్యనిర్వాహక వ్యవస్థ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**న్యాయస్థాన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం**

న్యాయవ్యవస్థపై పెరుగుతున్న పని భారాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన కోర్టు భవనాలు, సిబ్బంది, సాంకేతిక సదుపాయాలు ఇతర మౌలిక వసతులు అవసరమని న్యాయమూర్తి పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో కొత్త జిల్లాలకు తగిన న్యాయస్థాన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన సహకారం అందించాలని కోరారు.

**మహబూబాబాద్ జిల్లా కోర్టు భవనానికి త్వరలో శంకుస్థాపన**

వరంగల్ జిల్లా నుంచి విడిపోయి ఏర్పడిన మహబూబాబాద్ జిల్లాకు పూర్తిస్థాయి జిల్లా కోర్టు భవనం అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కోర్టు భవనానికి త్వరలోనే ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు, న్యాయవ్యవస్థకు చెందిన అధికారులు ఇతర సంబంధిత విభాగాల





సమన్వయం అవసరమని అన్నారు.

**జిల్లా కలెక్టర్ కృషికి అభినందనలు**

జిల్లా కలెక్టర్ న్యాయస్థాన మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పట్ల చూపుతున్న నిబద్ధతను న్యాయమూర్తి అభినందించారు. ఇటీవల ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా కూడా ఆమె కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. మరిపెడ న్యాయస్థాన ఏర్పాటుకు సహకరించిన జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులు, ాణజీ మురళీ మోహన్, ఇతర న్యాయమూర్తులు, న్యాయస్థాన సిబ్బంది, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరిపెడ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. బార్‌బెంచ్ సమన్వయంతో మరిపెడ న్యాయస్థానం ప్రజలకు సత్వర, సమర్థవంతమైన న్యాయం అందించే కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. న్యాయమూర్తులు ఎన్. రాజేశ్వర్ రావు, బిఆర్. మధుసూదనరావు, మాట్లాడుతూ జిల్లాలో కోర్టు భవనం ప్రారంభించడం సంతోషం కలిగించిందని, ప్రతీ ఒక్కరికీ తక్షణమే న్యాయ సేవలు అందించాలని సూచించారు, జిల్లాలో చరిత్రాత్మకమైన మరిపెడ లో కోర్టు ఆవిష్కృత , ప్రాముఖ్యత గురించి మాట్లాడారు, స్వంత జిల్లాలో ఉన్న అనుభవాలు గుర్తుకు చేసారు. అంతకు ముందు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో న్యాయమూర్తులకు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, సీనియర్, జూనియర్, జడ్జిలు శ్రీ డికె మురళీమోహన్, శాలిని షాకెల్లి, స్వాతి మురారి, కృష్ణతేజ్, ధీరజ్ కుమార్, జీవన్ కుమార్, మహతి వైష్ణవి, అఖిల, దిలీప్ కుమార్ నాయక్, సూర్య చంద్రకళ, క్యాన్ లాల్, చండే శరీ దేవి, జ్యోత్స్న, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, సంబంధిత జిల్లాలబార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ న్యాయవాదులు, ప్రజలు పాల్గొన్నారు.


---

# గర్భిణీ స్త్రీలకు పోషకాహారం చాలా ముఖ్యం



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 19:** పోషకాహారంతోనే రక్తహీనతకు చెక్ పెట్టవచ్చని అంగన్వాడి సూపర్‌వైజర్ సుజాత అన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, చిరుధాన్యాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సౌజన్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ నియోజకవర్గంలో వినాయక నవరాత్రుల వేడుకలు - దైద దంపతుల ప్రత్యేక పూజలు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 19:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నకిరేకల్ నియోజకవర్గం వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తమ నివాసం సమీపంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాన్ని దైద రవీందర్ , వారి సతీమణి దైద స్వప్న దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, పూలతో అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడు ప్రజలందరికీ విఘ్నాలు తొలగించి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతి ఏటా వినాయక నవరాత్రులను ఇదే భక్తి శ్రద్ధలతో జరుపుకుంటామని దైద దంపతులు తెలిపారు.

# మలిపెద్ది శ్రీనివాస్ గుప్తాకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** ఆర్యవైశ్య సంఘం షాద్‌నగర్ పట్టణ అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా గారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, కేశంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, షాద్ నగర్ కౌన్సెలర్ ప్యాట అశోక్, సీనియర్ జర్నలిస్ట్ లక్కాకుల రమేష్, చౌదర్ గూడెం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చలివేంద్రం రాజు, కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.




# విద్యార్థుల సౌకర్యమే మా ప్రాధాన్యం..

## పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

## మోడ్రన్ మరుగుదొడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** షాద్‌నగర్ మున్సిపాలిటీ 25వ వార్డు పరిధిలోని కుంటబండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునిక మరుగుదొడ్లను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. రాయికల్ టోల్ ప్లాజా వారి ఆర్థిక సహకారంతో ఈ మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు



మెరుగుపడితే విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని, పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాల అవసరాలను పరిశీలించి సాధ్యమైన మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, కౌన్సిలర్లు పెంటయ్య, రాజు నాయక్, మండల విద్యాధికారి మనోహర్, ముబారక్ అలీ ఖాన్, చందు నాయక్, రవితేజ, శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

# విద్య.. వైద్యం.. ఉద్యోగం. ఈఎల్‌వీ భాస్కర్ సేవా ప్రస్థానం



చౌటుప్పల్‌లో భారీ మెగా జాబ్ మేళా. వేలాది మంది యువతకు అవకాశం



## చౌటుప్పల్‌లో మెగా జాబ్ మేళా.. 75కు పైగా కంపెనీలు, 3 వేల మంది అభ్యర్థులు.. 500 మందికి పైగా ఉద్యోగాలు

**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం వీవీఆర్ గార్డెన్స్‌లో శనివారం ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా. ఇరుగుదిండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఘనంగా నిర్వహించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాకు 75కు పైగా ప్రముఖ కంపెనీలు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి సుమారు 3 వేల మంది నిరుద్యోగ యువత, అభ్యర్థులు హాజరై వివిధ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరిలో 500 మందికి పైగా అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రైవేట్ సంస్థలు, కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొని అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలను పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేశారు. పెద్ద సంఖ్యలో కంపెనీలు ఒకే వేదికపైకి రావడంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మంచి వేదికగా ఈ మేళా నిలిచింది. ఈ సందర్భంగా ఈఎల్‌వీ భాస్కర్ మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్య, వైద్యం, ఉద్యోగ రంగాల్లో యువతకు అండగా నిలవడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా మరిన్ని ఉద్యోగ మేళాలు, ఉపాధి అవకాశాల కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఈఎల్‌వీ భాస్కర్ టీం సభ్యులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాలం కాకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు

**వర్షాభావ పరిస్థితుల్లో నేపథ్యంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి**

**ఇప్పటికే 80% మేరా పంటలు ఎండిపోతున్నాయి**

**పంటలకు పంట బీమాను వర్తింపచేయాలి**

**గ్రామాల వారిగా పంట నష్టంపై అంచనా వేసి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** కాలం సరిగా లేక అన్ని వర్గాల రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా రైతులు తమ పంటలను నష్టపోయారని, ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యేడు సరైన సమయంలో వర్షాలు పడక, పంటలకు సరిపడా నీళ్లు లేక ఇప్పటికీ సుమారు 80% మేరా పంటలు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాలు మరింత అడుగంటుతే వరి పంట కూడా పండే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలినో పరిస్థితి నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అండగా నిలవవలసిన అవసరం ఉందని, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పంటల సాగుపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పంటల నష్టం పై అంచనా వేసి రైతులకు తగిన ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. పంట బీమా తక్షణ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని ప్రాంతాలలో మొక్కజొన్న పంట పూర్తిగా ఎండిపోయి ందని, వర్షంపై ఆధారపడి పంటలు స్థాయిలో సాగు కాలేదని చెప్పారు. రానున్న యాసంగి పంటలకైనా విత్తనాలు, ఎరువులు పెద్ద మొత్తంలో రైతులకు అందిం చాలని కోరారు. ఎలినో ప్రభావం ఎదుర్కొనే విధంగా రైతులకు సలహాలు సూచనలు చేసి వాతావరణానికి అనుకూలంగా పంటలు వేసే విధంగా ప్రోత్సహిం చాలని కోరారు. ప్రతి పంటకు మద్దతు ధర వచ్చే విధంగా, సకాలంలో పంటకు తగిన డబ్బులు అదే విధంగా ప్రభుత్వాలు చొరవ చూపాలని సూచించారు. రైతు బంధు నిధులను సైతం సకాలంలో విడుదల చేసి రైతుకు అండగా ఉండాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీకి అంకితమైన సుర్కంటి వెంకటరెడ్డి సేవలకు గుర్తింపు

**• సింగిల్ విండో డైరెక్టర్‌గా సుర్కంటి లక్ష్మమ్మ యాదిరెడ్డికి అవకాశం**



**తొలి అక్షరం/చౌటుప్పల్ సెప్టెంబర్ 19:** చౌటుప్పల్: కాంగ్రెస్ పార్టీ కోసం సుదీర్ఘకాలంగా అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేసిన సీనియర్ నాయకులు సుర్కంటి వెంకటరెడ్డి సేవలకు గుర్తింపు లభించింది. ఆయన కుటుంబానికి గౌరవం కల్పిస్తూ సుర్కంటి లక్ష్మమ్మ యాదిరెడ్డిని సింగిల్ విండో డైరెక్టర్‌గా నియమించే అవకాశం కల్పించారు.కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలోనూ కార్యకర్తలకు అండగా నిలుస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సుర్కంటి వెంకటరెడ్డి కీలకంగా పనిచేశారు. పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని, నాయకత్వానికి విధేయుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాలుగా నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, కార్యకర్తల సంక్షేమం వంటి అంశాల్లో ఆయన చేసిన కృషిని కాంగ్రెస్ శ్రేణులు గుర్తు చేసుకుంటున్నాయి. నాయకత్వం ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో నిర్వహిస్తూ పార్టీకి అండగా నిలిచిన వెంకటరెడ్డి సేవలకు ఈ అవకాశం సముచిత గౌరవంగా పలువురు అభివర్ణిస్తున్నారు.సుర్కంటి వెంకటరెడ్డి చేసిన సేవలను పరిగణనలోకి తీసుకుని ఆయన కుటుంబానికి అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. లక్ష్మమ్మ యాదిరెడ్డికి సింగిల్ విండో డైరెక్టర్ పదవి దక్కడం వెనుక సుర్కంటి వెంకటరెడ్డి సుదీర్ఘ రాజకీయ సేవలు, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత ప్రధానంగా నిలిచాయని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి.

# వర్షాభావంతో పంటలు ఎండిపోతున్నాయి

**- ప్రభుత్వం వెంటనే స్పందించాలి: ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్19:** వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుండటంతో రైతులు పెట్టుబడులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్షాభావ ప్రభావిత ప్రాంతాల్లో గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి, అర్హులైన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. నష్టపోయిన పంటలకు పంట బీమా వర్తింపజేసి రైతులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందన్నారు. యాసంగి సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతు కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవాలని నవీన్‌రెడ్డి కోరారు.

# మోత్కూల గూడలో ఘనంగా వినాయక పూజలు

**అన్నదానం మహాదానం.. మోత్కూల గూడలో భక్తిశ్రద్ధలతో వినాయక పూజలు**

**అన్నదానం మహాదానం.. మోత్కూల గూడలో ఘనంగా కార్యక్రమం**

**వినాయకుడి సన్నిధిలో అన్నదానం.. జెట్ట లావణ్య రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**





**తొలి అక్షరం/నందిగామ,సెప్టెంబర్ 19:** నందిగామ మండలంలోని మోత్కూల గూడ గ్రామంలో బేడ బుడగ జంగం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో ఆనందం నిండాలని కోరుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 'అన్నదానం మహాదానం.. సనాతన ధర్మం చూపిన ఆహార మహత్యం' అనే సందేశంతో జెట్ట లావణ్య రమేష్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దత్త రైస్ మిల్ శ్రీధర్, జెట్ట లావణ్య రమేష్ కార్యక్రమానికి సహకారం అందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం స్వీకరించారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వానరసి నరసింహులు, మాజీ సర్పంచ్ ఎల్లమ్మ నరసింహులు, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు బీర్ల మహేష్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షుడిగా మామిడిపల్లి శ్రీకాంత్‌యాదవ్

**• వార్డు సభ్యుల ఐక్యతే లక్ష్యం.. ఫోరం • నాగబెల్లి జ్యోతి మహేష్ చేతుల మీదుగా నియామక పత్రాలు స్వీకరించిన శ్రీకాంత్‌యాదవ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** షాద్‌నగర్ నియోజకవర్గ వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షుడిగా మామిడిపల్లి శ్రీకాంత్‌యాదవ్ నియమితులయ్యారు. ఫోరం వ్యవస్థాపకులు నాగబెల్లి జ్యోతి మహేష్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాలను స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ గ్యార సురేష్, కో-ఇంచార్జ్ మల్లేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి చెందిన వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ పార్టీలకు అతీతంగా ఐక్యతను బలోపేతం చేస్తానన్నారు. వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కులు, గౌరవం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామ పాలనలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన ఫోరం వ్యవస్థాపకులు నాగబెల్లి జ్యోతి మహేష్, జిల్లా ఇంచార్జ్ గ్యార సురేష్, కో-ఇంచార్జ్ మల్లేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'వార్డు సభ్యుల ఐక్యతే బలం.. హక్కుల సాధనే లక్ష్యం' అనే నినాదంతో ముందుకు సాగుతామని శ్రీకాంత్‌యాదవ్ స్పష్టం చేశారు.

# నిజాంపేట్‌లో అచేట్స్ యూత్ 24 ఏళ్ల వేడుకలు.. వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**కొలన్ లక్ష్మీనరసమ్మయాదిరెడ్డి దంపతుల సౌజన్యంతో అంగరంగ వైభవంగా అన్నప్రసాద వితరణ**

**రాము పంతులు ఆధ్వర్యంలో పసుపు-కుంకుమార్చనలు, పాలాభిషేకంతో పరవశించిన భక్తజనం**

**జనసంద్రంగా మారిన నిజాంపేట్ హనుమాన్ ఆలయ ప్రాంగణం.. అచేట్స్ యూత్ సేవా స్ఫూర్తిపై ప్రశంసల జల్లు**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ సెప్టెంబర్ 19:** నిజాంపేట్:పాతికేళ్ల రజతోత్సవాల దిశగా అడుగులు వేస్తూ, నిరంతర సామాజిక సేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన 'అచేట్స్ యూత్' 24 ఏళ్ల సేవా ప్రస్థాన వార్షికోత్సవ వేడుకలు శనివారం కన్నులపండువగా సాగాయి. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ బస్‌స్టాప్ సమీపంలోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలు, మహా అన్నదానం భక్తజన సందోహంతో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే ప్రాంగణమంతా గణపతి నామస్మరణలు, పవిత్ర మంత్రోచ్చారణలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

**శాస్త్రోక్తంగా పూజాధికాలు.. పరవశించిన ప్రాంగణం:** వేడుకల్లో భాగంగా హనుమాన్ ఆలయ ప్రధాన అర్చకులు రాము పంతులు పర్యవేక్షణలో బప్పా గణపయ్యకు అత్యంత నిష్ఠతో, భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం, సుగంధ ద్రవ్యాలతో మంగళ స్నపనాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి శోభాయమానంగా పసుపు-కుంకుమార్చనలు, సహస్ర నామార్చనలు, విశేష పుష్పాలంకరణ అత్యంత ఘనంగా సాగాయి. వేద మంత్రాల మధ్య సాగిన ఈ దివ్య పూజా క్రమం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. గణనాథుని దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని భక్తజనం పులకించిపోయారు.

**మురిసిన భక్తజనం.. మురిపించిన అన్నప్రసాదం:** పూజా కార్యక్రమాల అనంతరం ఆధ్యాత్మిక పవిత్రతతో సాగిన ఈ సేవాయజ్ఞంలో ప్రముఖ దాతలు కొలన్ లక్ష్మీనరసమ్మ, యాదిరెడ్డి దంపతులు ముఖ్య సౌజన్యకర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "ఆకలి తీర్చడమే అత్యుత్తమ దానమని, బప్పా గణపయ్య దివ్య ఆశీస్సులతో ఈ మహా అన్నదానంలో భాగస్వాములయ్యే పవిత్ర అవకాశం దక్కడమే పూర్వజన్మ సుకృతం. అచేట్స్ యూత్ 24 సంవత్సరాలుగా నిరంతరాయంగా ఇలాంటి సత్కార్యాలు నిర్వహించడం అభినందనీయం. వారి సేవా నిరతి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలి" అని ఆకాంక్షించారు. కార్యక్రమానికి తరలివచ్చిన వేలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అచేట్స్ యూత్ కమిటీ సభ్యులు పక్కా ప్రణాళికతో ప్రత్యేక క్యూలైన్లు, మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేశారు. అచేట్స్ యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ.. "గడిచిన 24 ఏళ్లుగా స్థానికుల, పెద్దల ప్రోత్సాహంతోనే ఈ సేవా ప్రయాణాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నాం. ఈ వార్షికోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించడం మాకెంతో తృప్తిని, ఉత్సాహాన్ని ఇచ్చింది. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా భవిష్యత్తులోనూ మరిన్ని విస్తృతమైన సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపడతాం" అని స్పష్టం చేశారు.ఆధ్యాత్మికత, సామాజిక సేవ మేళవింపుగా సాగిన ఈ వార్షికోత్సవం నిజాంపేట్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వచ్చిన ప్రతి ఒక్కరికీ ఆప్యాయంగా అన్నప్రసాదాన్ని వడ్డిస్తూ అచేట్స్ యూత్ సభ్యులు చూపిన సేవా దృక్పథాన్ని స్థానికులు, భక్తులు ముక్తకంఠంతో కొనియాడారు.

# మునిగలవీడులో వినాయక నిమజ్జనానికి శ్రీకారం.. పాల్గొన్న ఎస్ఐ జి. కరుణాకర్

**యూత్ నాయకుడు నల్లాని ప్రవీణ్ రావు ఆహ్వానం మేరకు హాజరు.. కొబ్బరికాయ కొట్టి నిమజ్జన కార్యక్రమం ప్రారంభం ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో నిమజ్జన వేడుకలు**



**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 19:** నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యూత్ నాయకుడు నల్లాని ప్రవీణ్ రావు ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎస్ఐ జి. కరుణాకర్ కొబ్బరికాయ కొట్టి వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి బయలుదేరారు. ఎస్ఐ కరుణాకర్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.

# రామన్నపేట ఎక్సైజ్ సీఐ, ఎస్సైలకు గీత పనివారల సంఘం సన్మానం





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 19:** రామన్నపేట సర్కిల్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు, ఎస్సై అరుణ్ కుమార్ లను గీత పనివారల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, మండల నాయకులు లగ్గోని యాదయ్య మాట్లాడుతూ కల్లుగీత సొసైటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే ఎక్స్‌గ్రేషియో, పింఛను, ఇతర సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. బెల్ట్ షాపులను నివారించి, కల్తీ మద్యం, కల్తీ కల్లును అరికట్టాలని వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన సీఐ ఏడుకొండలు మాట్లాడుతూ కల్తీని ఉపేక్షించబోమని, గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగాపురం వెంకటయ్య, యాదయ్య, చెరుకు శివరాజ్, నోముల వెంకటేశం, భూపతి నరసింహ, చెరుకు సత్యనారాయణ, వీరమల్ల లక్ష్మీనారాయణ, బండారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి: నాచారం సిఐ కొత్తపల్లి ధనుంజయ

- రూల్స్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- శోభాయాత్ర నిర్వాహకులకు సీఐ ఆదేశాలు
- డీజేలు,అశ్లీల నృత్యాలపై నిషేధం
- సైబర్ నేరాలు,మహిళల రక్షణపై అప్రమత్తత




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి పి సైదులు సెప్టెంబర్19:** నవరాత్రుల ఆనందోత్సాహాల అనంతరం జరిగే గణేష్ నిమజ్జన వేడుకలను భక్తులు, కాలనీవాసులు, మండప నిర్వాహకులు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని నాచారం పోలీస్ స్టేషన్ సీఐ (ఎస్హెచ్ఓ) కొత్తపల్లి ధనుంజయ పిలుపునిచ్చారు. నిమజ్జనోత్సవ ఏర్పాట్లు, నిబంధనలపై సిఐ కొత్తపల్లి ధనుంజయ మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సౌకర్యార్థం పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు.పోలీసు శాఖ కేటాయించిన నిర్ణీత సమయానికే శోభాయాత్రను ప్రారంభించి,సమయానికి నిమజ్జనం పూర్తి చేసేలా కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహించాలి అని సూచించారు.పరిమితికి మించి శబ్దం చేసే డీజే సిస్టమ్‌లు,అసభ్యకరమైన డ్యాన్సులకు నిమజ్జన శోభాయాత్రలో స్థానం లేదు అని స్పష్టం చేశారు.సాంప్రదాయ వాయిద్యాలతో, భక్తిరసంతో వేడుకలు నిర్వహించుకోవాలి అని పిలుపునిచ్చారు.ర్యాలీలు,నిమజ్జన సమయంలో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినా లేదా ఇతరులకు అసౌకర్యం కలిగించినా ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి అని తెలిపారు. శోభాయాత్రలో మహిళలు,చిన్నారుల రక్షణ కోసం షీటీమ్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయి అని తెలిపారు.ఈవ్‌టీజింగ్, వేధింపులకు పాల్పడే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.వేడుకల వేళ ప్రజలు ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఆయన తెలిపారు.నిమజ్జన ప్రదేశాల్లో ఏవైనా అనుమానాస్పద వస్తువులు గానీ, వ్యక్తులు గానీ కనిపిస్తే వెంటనే 100 నంబర్‌కు లేదా నాచారం పోలీసులకు సమాచారం అందించాలి అని కోరారు.ప్రజా సేవ,రక్షణే పోలీసుల ప్రథమ ప్రాధాన్యం అని తెలిపారు.ప్రజలంతా పోలీసింగ్‌కు సహకరించి నిమజ్జన మహోత్సవాన్ని దిగ్విజయం చేయాలి అని నాచారం ఇన్స్పెక్టర్ కొత్తపల్లి ధనుంజయ స్పష్టం చేశారు.

# భక్తిశ్రద్ధలతో గణపతి పల్లకి శోభాయాత్ర

- ఫీర్జాదిగూడ వినాయకనగర్‌లో కోలాహలంగా గణేష్ ఉత్సవాలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్19:** మేడ్చల్ జిల్లా పరిధిలోని ఫీర్జాదిగూడ వినాయకనగర్‌లో శనివారం గణపతి పల్లకి శోభాయాత్ర భక్తిశ్రద్ధల నడుమ కన్నులపండువగా జరిగింది. కాలనీ వాసులంతా ఐక్యమత్యంతో గత పదేళ్లుగా ఈ గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. గణపతి నవరాత్రుల సందర్భంగా మండపంలో ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చన, పల్లకి సేవ, మహా అన్నదానం,పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ వేడుకల్లో మహిళలు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు గణేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణం..సంతోషకర జీవితం









- హెల్మెట్ తప్పనిసరి
- మందేసి బండి తీస్తే కఠిన చర్యలు
- డీఐ వరుణ్‌కాంత్ రెడ్డి
- మహిళల భద్రతే లక్ష్యం -షీటీమ్ సేవలు
- షీటీమ్ ఎస్సై కమలాబాయి
- గణేష్ మండపం వద్ద రోడ్ సేఫ్టీ,షీటీమ్ అవగాహన
- శోభాయమానంగా గణేష్ సురక్ష సంకల్ప్-2026

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్ 19:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాఘవేంద్ర నగర్‌లోని గణేష్ పండల్ వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో గణేష్ సురక్ష సంకల్ప్-2026 పేరిట ప్రత్యేక రోడ్డు భద్రత, షీటీమ్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మెరుగైన భవిష్యత్తు కోసం సంకల్పం అనే ముఖ్య ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు, యువత, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఐ వరుణ్‌కాంత్ రెడ్డి హాజరై ప్రసంగించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,అతివేగంగా వాహనాలు నడపవద్దని సూచించారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ఉత్సవాల సమయంలో రహదారులపై ప్రయాణించేటప్పుడు ప్రజలంతా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. అనంతరం షీటీమ్ ఎస్సై కమలాబాయి మాట్లాడుతూ.. మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా షీటీమ్ సేవలు, మహిళలపై వేధింపులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈవ్‌టీజింగ్, ఇతర సమస్యలు ఎదురైతే వెంటనే షీటీమ్‌ను ఎలా సంప్రదించాలో ఆచరణాత్మకంగా తెలపడంతో పాటు, ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన, ఆహ్లాదకర వాతావరణంలో సురక్షితంగా జరుపుకునేందుకు స్థానిక ప్రజలు,మండప నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మైబెల్లీ,ఎస్సై భాస్కర్,ఎస్సై గోవర్ధన్,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే ప్రజా సంక్షేమం

- సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో 45చెక్కుల పంపిణీ
- ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ఘాటు వ్యాఖ్యలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్19:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే సంక్షేమ రంగానికి సరికొత్త అర్థం చెప్పిందని,కాంగ్రెస్ ప్రజా పాలనలోనే నిజమైన ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ స్పష్టం చేశారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 45 చెక్కులను ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాక్షేమం కోసం ప్రభుత్వం ఉచిత పథకాలను అమలు చేస్తుంటే, కొంతమంది ఓర్వలేక కోర్టుల్లో కేసులు వేసి స్టేలు తెప్పించారు.అందుకే లబ్ధిదారులకు చెక్కుల అందజేతలో కొంత ఆలస్యం జరిగింది అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక కేసీఆర్, ఆయన బృందం రకరకాల కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు.ప్రజలకు మంచి జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందనే భయంతో, రాష్ట్రానికి నష్టం కలగాలని,వర్షాలు పడకూడదని హరీష్ రావు క్షుద్ర పూజలు కూడా చేశారని టీవీలు, మీడియాలో చూశామని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. గత 10 ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ నాయకులు భూకబ్జాలు, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఫామ్‌హౌస్‌లు,వేల ఎకరాల అసైన్డ్ భూములను తమ కుటుంబసభ్యుల పేరిట రాసుకున్నారని విమర్శించారు.దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి మాట తప్పారని, దేశ విదేశాల్లో సొంత వ్యాపారాలు పెట్టుకుని ఆస్తులు పెంచుకున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆయన తెలిపారు. పది ఏళ్ల తర్వాత పేదలకు కొత్త రేషన్ కార్డులు,నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఉదయం టిఫిన్,మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, సామాన్యులు,ఆటో డ్రైవర్లకు ఆసరాగా ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. రాష్ట్ర ఖజానాను గత ప్రభుత్వం ఖాళీ చేసినప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. తిరుమలగిరి తహసిల్దార్ భిక్షపతి, లబ్ధిదారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పల్ ప్రెస్‌క్లబ్ వినాయకుడి నిమజ్జనం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్19:** ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి నిమజ్జన మహోత్సవం శనివారం కోలాహలంగా జరిగింది.భక్తిశ్రద్ధలు, శోభాయాత్ర నడుమ లంబోదరుడికి నిర్వాహకులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద స్వామివారికి ముందుగా ప్రత్యేక పూజలు,హారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ప్రాంగణం నుంచి ప్రారంభమైన భారీ శోభాయాత్ర స్థానిక పుర వీధుల గుండా ఉత్సాహంగా సాగింది. పాత్రికేయులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకట్రాంరెడ్డి,ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి.తిరుపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శి జి.శివాజీ,వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సాగర్,ఉపాధ్యక్షులు కె.నరోత్తమరెడ్డి, ఎ.వి.శ్రీధర్ రావు పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే కోశాధికారి గుత్తి శేఖర్, జాయింట్ సెక్రటరీ డి.రాజులతో పాటు సీనియర్ జర్నలిస్టులు పి.మహేందర్ రెడ్డి,కె.చంద్రమౌళి, ఒ.రమేష్,ఎం.శ్రీశైలం,కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

